'వావిలాల'లో అభివృద్ధి పనులు చేపట్టండి..

బాలానగర్, నవంబర్ 21 : వావిలాలలో బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్‌కు కేటాయించిన స్థలంలో అభివృద్ధి పనులు చేపట్టి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డికి గురువారం అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అంబటి సునిల్‌కుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. వావిలాలలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం స్థలం కేటాయించడం హర్షణీయమన్నారు. ఆస్థలంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి అలెక్స్, బాలాజీ, రాజునాయక్ తదితరులున్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 21 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో డ్రైనేజీ నెలకొన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బ్రిక్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డికి గురువారం వర్సిటీ ప్రొటెక్షన్ ఫోర్స్ విద్యార్థి నాయకులు వినతిపత్రం అందజేశారు. వర్సిటీలో డ్రైనేజీ సమస్యతో దుర్వాసనతో విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్సిటీలోని స్పందన బ్లాక్, క్యాంటీన్, క్యాంపస్ 2వ గేట్, కిన్నెర, మంజీరా వసతిగృహాల వెనుక డ్రైనేజీలు పొంగిపొర్లడంతో దుర్వాసన వస్తుందన్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. విద్యార్థి నాయకులు పిల్లి సిద్ధార్థ్, శివకృష్ణ, బ్రహ్మంగౌడ్, అర్జున్‌గౌడ్, చంద్రశేఖర్, సాయికుమార్ రాథోడ్, సాత్విక్, శ్రీను,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వండి

● టౌన్ ప్లానింగ్ అధికారులకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచన

కుత్బుల్లాపూర్, నవంబర్ 21 : ఇంటి అనుమతుల విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గురువారం గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో డీసీ మల్లారెడ్డితో పాటు టౌన్‌ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటి నిర్మాణాల కోసం అనుమతుల కోసం వచ్చే నిర్మాణదారులను వక్ఫ్, దేవాదాయల శాఖల పేర్లు చెప్పి అనుమతులు ఇవ్వకుండా, కోర్టు ఉత్తర్వులను సైతం లెక్క చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. నిబంధనల మేరకు అనుమతులు సకాలంలో మంజూరు చేయాలని సూచించారు. అనంతరం ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష చేపట్టి పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీసీ మల్లారెడ్డి, టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

తెలంగాణ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కుత్బుల్లాపూర్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో తాను ముదిరాజ్‌లను బీసీ- డి నుండి ఏలోకి మార్చాలనే డిమాండ్ చేశానని, భవిష్యత్‌లో మరింత కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఆటో బలరాం, నదీమ్ రాయ్, మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి, సభ్యులు రవీందర్‌ముదిరాజ్, మధుసూదన్, నరసింహాముదిరాజ్, ఉమారాణి, కృష్ణవేణి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఘనంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠ

జగద్గిరిగుట్ట : ధార్మిక కార్యక్రమాలతో ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో గురువారం విగ్రహప్రతిష్ఠాపన జరిగింది. ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేసి మాట్లాడారు. కృష్ణంరాజు, శంకరయ్య, ఆంజనేయులు, సాయికిరణ్, రామచంద్రరావు, ధనుంజయ్‌రావు, రమణయ్య పాల్గొన్నారు.

నీరు అత్యంత విలువైన సహజ వనరు

● ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు

మాదాపూర్, నవంబర్ 21: నీరు భూమిపై అత్యంత విలువైన సహజ వనరులలో ఒకటని, ఇది అన్ని రకాల జీవులకు అవసరమని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మాదాపూర్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో వాటర్ కరెన్సీ థీమ్‌తో ఏర్పాటు చేసిన 30వ ఇండియన్ ప్లంబింగ్ కాన్ఫరెన్స్-2024 కార్యక్రమంలో మంత్రి వర్చువల్ విధానంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహదారు హర్కర వేణుగోపాల్‌రావు, న్యూ ఢిల్లీ ట్రేడ్ కమర్షియల్, సౌత్ ఏసియా కౌన్సిల్ కో ఆర్డినేటర్ సోరెన్ నోరెలుండ్, కన్నిక్ మార్కర్డ్‌సెన్, ఐజీబీసీ చైర్మన్ సి. శేఖర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నీటి సంరక్షణలో డెన్మార్క్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. నీటి వ్యవస్థను స్థాపించడం, నిర్వహించడంలో ప్లంబింగ్ పరిశ్రమ చేస్తున్న కృషి అమూల్యమైనదన్నారు. పైప్‌లు అమర్చడానికి మాత్రమే కాకుండా ప్రజారోగ్యం, పర్యావరణ సుస్థిరతకు ప్లంబింగ్ నిపుణులు నిజమైన సంరక్షకులుగా ఉన్నట్లు తెలిపారు. నీటి సంరక్షణను ప్రోత్సహించడం, ప్రతి చుక్కను లెక్కించడం, భవిష్యత్ తరాల కోసం నీటిని ఆదా చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహదారు వేణుగోపాల్ రావు అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టు మరింత పురోగమిస్తే, నగరం పూర్వ వైభవాన్ని పొందుతుందన్నారు.

హైదరాబాద్‌లో ప్రస్తుతం తాగు, వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య ఇతర అవసరాలకు సరిపడా నీరు ఉందని తెలిపారు. పారిశ్రామిక మురుగు నీటిని శుద్ధి చేయడం, బోరు బావులను నియంత్రించడం ద్వారా భూగర్భజలాలను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో 300 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇండ్ల యజమానులపై విద్యుత్ భారం తగదు..

బాలానగర్, నవంబర్ 21 : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు ఇండ్ల యజమానులపై భారం వేయడం బాధాకరమని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధి సమతానగర్‌కు చెందిన పలువురు బాధితులు కార్పొరేటర్‌ను కలిసి విద్యుత్‌శాఖ అధికారుల తీరును ఆయనకు వివరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. 10 మీటర్లు దాటితే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలని సమతానగర్‌లో 20మంది ఇంటి యజమానులకు నోటీసులు అందజేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రజలపై భారం మోపడం సిగ్గుచేటు అన్నారు. మద్యతరగతి ప్రజలు కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకోవడానికి రూ. 4లక్షలు వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలిచి మీటర్ల ఏర్పాటు విషయంపై పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో కన్నయ్య, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ సతీశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సమతానగర్ కాలనీవాసులు

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

అల్లాపూర్,నవంబర్ 21 : నాలా అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని కార్పొరేటర్ సబీహాబేగం అధికారులకు సూచించారు. అల్లాపూర్ డివిజన్ రామారావునగర్‌లో జరుగుతున్న నాలా నిర్మాణ పనులను గురువారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలా పరీవాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ముంపు సమస్యకు ఎమ్మెల్యే మాధవరం శాశ్వత పరిష్కారం చూపారన్నారు. నాటి మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.కోట్ల నిధులు ముంజూరు చేయించి నాలా పనులు మొదలు పెట్టి.. 90శాతం పూర్తిచేశారన్నారు. మిగిలిన 10 శాతం పనులు పూర్తయితే ముంపు సమస్య నుండి ప్రజలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి, సత్యం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రామారావునగర్‌లో నాలా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

కార్మికుల హక్కుల సాధనకు పోరాడతా..

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 21 : భవన నిర్మాణ రంగ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్, మసీద్‌బండలోని ఎస్ ఎంఆర్ కన్‌స్ట్రక్షన్స్‌లో శివ అనే కాంట్రాక్టర్ వద్ద.. రాహుల్, ధర్మేంద్రకుమార్, మనీశ్ గత కొన్నేండ్లుగా కార్మికులుగా పనిచేస్తున్నారు. వారి జీతం డబ్బులను ఇవ్వడానికి కాంట్రాక్టర్ శివ ఇబ్బందులు పెడుతున్నాడు. ఈ విషయమై బాధితులు కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించగా... ఆయన కాంట్రాక్టర్‌తో మాట్లాడి. వారి జీతం డబ్బులు రూ.85 వేలను ఇప్పించాడు. ఈ సందర్భంగా రవిసింగ్ మాట్లాడుతూ.. కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, వారికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నేలలు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు ఉన్నారు.

బాధిత కార్మికులకు జీతం డబ్బులను అందజేస్తున్న కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : ఏసీపీ

దుండిగల్,నవంబర్ 21 : ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గాజులరామారం సర్కిల్ సూరారంలోని మల్లారెడ్డి వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ర్యాగింగ్ పేరుతో జూనియర్‌లను వేధించడం నేరమన్నారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లు తేలితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని వైద్య విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సీఐ ఎస్.భరత్‌కుమార్, కళాశాల డీన్ వీవీ.శాస్త్రి, అడ్మిన్ వెంకటేశ్, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి

ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఆర్డీఓకు వినతి

కుత్బుల్లాపూర్, నవంబర్ 21: పేట్ బషీరాబాద్‌లోని సర్వే నంబర్ 25/1, 25/2 ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరుతూ గురువారం మల్కాజిగిరి ఆర్డీఓ శ్యామ్‌ప్రకాశ్‌కు బీజేపీ నాయకులు ఆకుల సతీశ్, జయశంకర్‌గౌడ్‌తోపాటు తదితరులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 25/1,2 ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వే నంబర్ 25/2లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని వారికే అందించాలన్నారు. కొంతమంది కబ్జాదారులు 58,59 జీఓ కింద అక్రమంగా రెగ్యులరైజ్ చేశారని, విచారణ చేపట్టాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ సత్వర చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రహమాన్‌ను ఆదేశించారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

మియాపూర్, నవంబర్ 21 : వివేకానందనగర్ డివిజన్ వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ సబ్‌స్టేషన్ నుంచి బాలకృష్ణనగర్ వరకు జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ట్రాఫిక్ సీఐ ముత్తు, జల మండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అత్యంత రద్దీగా ఉండే ఈ దారిలో సీవరేజ్, మ్యాన్ హోళ్ల మరమ్మతులు, విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు అమీరుద్దీన్, పీరు నాయక్, సూర్యం, కాలనీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరెడ్డి, రమణ, విక్రమ్, ప్రవీణ్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో కార్తిక వనభోజనాలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 21 : కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్తికమాస వనభోజనాలు సందడిగా సాగాయి. కాలనీ 6వ ఫేజ్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు పాల్గొని ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించడం అభినందనీమన్నారు. వేడుకల్లో సీనియర్ సిటిజన్స్, కాలనీవాసులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒకరి చదువు మూడు తరాలకు వెలుగు : డీసీపీ

జగద్గిరిగుట్ట,నవంబర్ 21: కుటుంబంలో ఒకరు బాగా చదివి ఉన్నత స్థానంలో నిలిస్తే మరో మూడు తరాలు ప్రతిభ కనబరుస్తారని బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్ అన్నారు. జగద్గిరిగుట్టలో గురువారం జరిగిన కార్యక్రమానికి డీసీపీ అతిథిగా హాజరయ్యారు. పలువురు పేద విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ అందించిన 20 ల్యాప్‌టాప్‌లను ఏసీపీ హన్మంతరావు, సీఐ నర్సింహతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని అన్నారు. తాను ఐపీఎస్ సాధించడంలో ఎదురైన సవాళ్లను విద్యార్థులకు వివరించారు. పేదిరికం పోవాలంటే బాగా చదువుకోవడమే మార్గమన్నారు. సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అక్షయసంస్థ చైర్మన్ ప్రసాద్, ప్రతినిధులు సాయినాథ్, రాజశేఖర్, విజయ్ కుమార్, సఫియా, గౌతమ్, రేఖ, రిషిత, శ్రావణి, తేజశ్విని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న డీసీపీ సురేశ్‌కుమార్

నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం

దుండిగల్,నవంబర్ 21 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 191 ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన పేద విద్యార్థిని వి.వైష్ణవి నిజాంపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నది. ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆమె చదువుకు అయ్యే ఖర్చు రూ.50వేలు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. గురువారం అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యుడు నల్లాది హరి విద్యార్థిని వైష్ణవికి సంబంధించి ఫీజులో సగం రూ.25 వేలను చెక్కు రూపంలో పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. దీంతో విద్యార్థినితో పాటు ఆమె కుటుంబసభ్యులు హరికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల నిర్వహకులకు ఫీజు చెక్కును అందజేస్తున్న హరి

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

అల్లాపూర్, నవంబర్ 21 : అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అల్లాపూర్ బ్యాంకుకాలనీలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందన్న సమాచారం మేరకు పెట్రోలింగ్ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడికి సుమారు 45 సంవత్సరాల వయసు ఉండవచ్చని, వంటి మీద దుప్పటి, టవల్ ఉందని పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు అల్లాపూర్ పోలీసులకు సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి కోరారు.

వ్యక్తి అదృశ్యం

కొండాపూర్, నవంబర్ 21 : మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా నర్సింహులుపేట మండలం పెద్దనగరానికి చెందిన వెంకన్న (50), తన భార్య అజ్మీర కళతో కలిసి చందానగర్ హుడా కాలనీలో నివాసం ఉన్నారు. అనంతరం ఏడాది క్రితం తమ సొంత ఊరికి వెళ్లిపోయారు. అయితే వెంకన్న తన భార్య బంగారు ఆభరణాలను తాకట్టు నుంచి విడిపించుకునేందుకు ఈ నెల 17న వచ్చిన ఇద్దరూ హుడా కాలనీలోని తెలిసిన వారింట్లో ఉన్నారు. అయితే కళ మతిస్థిమితం సరిగా లేని భర్త వెంకన్నను ఇంట్లోనే ఉండమని చెప్పి వెళ్లింది. తాను కూడా షాప్‌నకు వెళ్తున్నట్లు చెప్పిన వెంకన్న ఇంట్లో నుంచి వెళ్లి ఎంతకీ తిరిగి రాలేదు. దాంతో భార్య కళ స్థానికంగా తెలిసిన వారిని, బంధువులను ఆరా తీయగా సమాచారం లభించలేదు. దీంతో చందానగర్ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అదృశ్యమైన వెంకన్న(ఫైల్)

చెట్లకొమ్మలను తొలగించండి

దుండిగల్,నవంబర్ 21 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సంబంధిత అధికారులను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రచ్చధర్ కోరారు.

ముంపు నుంచి కాపాడేలా నాలాల విస్తరణ

● శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, నవంబర్ 21 : వరదలతో కాలనీలు ముంపునకు గురి కాకుండా నాలాల విస్తరణ చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. నాలాలను అనుసంధానించడం ద్వారా శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు నుంచి పటేల్ చెరువు వరకు చేపట్టనున్న నాలా విస్తరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత అనుభవాల నేపథ్యంలో ముంపు సమస్యలు పునరావృతం కాకుండా పనులను చేపడుతున్నామన్నారు చెరువుల్లో పూడిక తొలగింపు, నాలాల్లో వ్యర్థాల ఏరివేత సహా వరద నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయిస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

మియాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే, కార్పొరేటర్ తెలిపారు.

పటేల్ చెరువు వద్ద నాలా విస్తరణపై అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నాలాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

కొండాపూర్ : నియోజకవర్గంలో నాలాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. గురువారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫూర్‌నగర్ కాలనీ జంక్షన్ నుంచి దుర్గం చెరువు, సైబర్‌హిల్స్ నుంచి జనార్దన్ హిల్స్, యూరో కిడ్స్ స్కూల్ వరకు రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలాలను ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నాలాల విస్తరణను చేపడుతున్నట్లు తెలిపారు. డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరకుండా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

కార్యక్రమాల్లో జీహెచ్ఎంసీ డీఈ ఆనంద్, ఏఈ జగదీశ్, కాంట్రాక్టర్ పీఎస్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉర్సు

జగద్గిరిగుట్ట : వేడుకల్లో పాల్గొన్న కేఎం ప్రతాప్, నిర్వాహకులు

దుండిగల్,నవంబర్ 21 : సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని దర్గాలో చోటు బాబా ఆధ్వర్యంలో గురువారం ఉర్సు , గంధం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి శ్రీశైలంగౌడ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు చౌడ శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్, జగన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి సర్వే నంబర్ 58 నుంచి 226 వరకు రిజిస్ట్రేషన్‌లు నిలిపివేసిన విషయంపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు పద్మానగర్ ఫేస్-2 కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అప్పారావు, దుర్గారావు, ఓబుల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

వేడుకగా హెచ్ఎంటీ దర్గా ఉర్సు

జగద్గిరిగుట్ట : హెచ్ఎంటీ దర్గా ఉర్సులో భాగంగా రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో గురువారం సందల్ నిర్వహించారు. మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్, మహమ్మద్ రియాజ్, సిరాజ్, ఖాదర్, ఖలీల్, గౌస్, షాకీర్, అన్వర్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

శామీర్‌పేట, నవంబర్ 21: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు, ఉమ్మడి శామీర్‌పేట మండల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు కర్క పట్ల రాము ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం ఉప్పర్‌పల్లిలోని ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్‌పల్లి మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి శంకరయ్యముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు రవీందర్‌ముదిరాజ్, రామచందర్ ముదిరాజ్, మత్స్యకార్మిక సంఘం ఉపాధ్యక్షుడు రమేశ్ ముదిరాజ్, వల్లపు రాజుముదిరాజ్, కట్టెల బాలకృష్ణ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, యాదగిరిముదిరాజ్, శ్రీనుముదిరాజ్, గణేశ్ ముదిరాజ్, శ్రీకాంత్‌ముదిరాజ్, నర్సింహ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు రాము ముదిరాజ్

క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు

వివిధ విభాగాల్లో బహుమతులను పొందిన సుచిత్ర నారాయణ పాఠశాల విద్యార